
శ్రీ రాజా రంగయ్యప్ప రావు & శ్రీ చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల

# విశ్వనాథ సాహిత్య సమాలోచనం



## SRR & CVR Government Degree College (A), Vijayawada

Proceedings of the Two day National Seminar on the Literature of
Jnanapeeth Awardee, Kavi Samrat, Padmabhushan Dr. Viswanatha Satyanarayana
held on 7-8 September, 2017

Organized by the Departments of Telugu, Hindi & Sanskrit

ISBN 978-93-5288-332-5

# విశ్వనాథ సాహిత్య సమాలోచనం

జాతీయ సదస్సు ప్రత్యేక సంచిక

**7, 8 సెప్టెంబరు, 2017**

గౌరవ సంపాదకులు

## డాక్టర్ వెలగా జోషి

ప్రిన్సిపల్ & అధ్యక్షులు

సంపాదకులు

డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ

డాక్టర్ వేల్పుల మోహనరావు

డాక్టర్ ఇవటూరి శ్రీనివాసరావు

డాక్టర్ మెండా దేవానందకుమార్

తెలుగు హిందీ సంస్కృత విభాగాలు

**శ్రీ రాజా రంగయ్యప్పారావు & చుండూరు వెంకటరెడ్డి ప్రభుత్వ డిగ్రీ (స్వ) కళాశాల**

విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్

**Phone:0866-2430060 Fax:0866-2441092**

**Email : principal@srrcvr.org, srrandcvr@gmail.com**

**Webstie: www.srrcvr.org**

National Seminar Papers on **'The Literature of Kavi Samrat Viswanatha Satyanarayana'** named as ***Viswanātha Sāhitya Samālo:chanam***

*1st Edition: May, 2018*
Copyright @ Publisher

*Hon'ble Editor*
Dr. Velaga Joshi

*Editors*
Dr. Kanukollu Balakrishna
Dr. Velpula Mohanarao
Dr. Ivaturi Srinivasa Rao
Dr. Menda Devananda Kumar

**ISBN 978-93-5288-332-5**

Pages : xvi + 403

Copies : 500

Price : 600/-

*DTP & Cover Page Design*
P. Sobha Rani
Vijayawada, Cell: 9032773821

*Publisher*
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

*Printers*
**Rohit Printers**
Vijayawada
Cell: 9030866059

*For Copies*
Departments of Telugu, Hindi & Sanskrit
SRR & CVR Govt. Degree (A) College,
Vijayawada, Krishna Dist., A.P.

ISBN 978-93-5288-332-5

# విషయసూచిక

ప్రవేశిక

ప్రముఖుల సందేశాలు


మాన్యశ్రీ మండలి బుద్ధప్రసాద్‌గారు

మాన్యశ్రీ ఆచార్య ఎస్. రామకృష్ణారావుగారు

మాన్యశ్రీ డా॥ దీర్ఘాసి విజయభాస్కర్‌గారు

మాన్యశ్రీ జూనూతుల వేంకట మార్కండేయశర్మగారు

మాన్యశ్రీ డా॥ వెలగా జోషిగారు


సాహిత్య సమాలోచనం


1. విశ్వనాథ సాహిత్య సమాలోచన - ఆచార్య మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి 1-6
2. అధునాతన సనాతనకవి శ్రీ విశ్వనాథ - డాక్టర్ కాండూరి సీతారామచంద్రమూర్తి 7-9
3. విశ్వనాథవారి రచనాప్రాగల్భ్యం - డాక్టర్ రంకిరెడ్డి రామమోహనరావు 10-11
4. విశ్వనాథ సాహిత్య సమాలోచన - డాక్టర్ ఎన్. హెచ్. పి. కిరణ్‌కుమార్ 12-13
5. సాహితీ సమరయోధుడు విశ్వనాథ సత్యనారాయణ - డాక్టర్ ఆర్. రవీంద్ర భాస్ 14-17
6. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గారి గురించి - విశ్వనాథ సత్యనారాయణ 18-21
7. కళాతాత్త్వికుడుగా విశ్వనాథ - డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు 22-24
8. సాహిత్యశిల్పం విశ్వనాథ - డాక్టర్ పోగుల విశ్వప్రసాద్ 25-28
9. బ్రాహ్మీమయమూర్తి, మాహాకవిసమ్రాట్టు .... విశ్వనాథ సత్యనారాయణ డాక్టర్ డి యస్ వి యస్ బాలసుబ్రహ్మణ్యం 29-33
10. విశ్వనాథ సత్యనారాయణ జీవితవిశేషాలు : ఒక సమాలోచన - మల్లెపోగు రాజన్న 34-37
11. విశ్వనాథ ఛందోవిన్యాసాలు - ఉన్నవ గణేష్ 38-39
12. తెలుగువాడి ఆస్తి - డాక్టర్ కమ్ముల రవి గంగాధర శేషుకుమార్ 40
13. విశ్వనాథ రచనలు - భావకవిత్వం - డాక్టర్ ఎన్. అనిత మార్గరెట్ 41-44
14. విశ్వనాథ భావనలో తెలుగుభాష - విల్లూరి అప్పల సత్యనారాయణ 45-47
15. విశ్వనాథ సుందరం - డాక్టర్ జయంతి చక్రవర్తి 48
16. విశ్వనాథవారి కవితావైభవం - జి. ఎం. మల్లీశ్వరి 49-51
17. నవ్య సంప్రదాయ కవిత్వోద్యమం - జె. కోమల ప్రియదర్శిని 52-54
18. ఆధునిక కవితా పితామహుడు విశ్వనాథ - యడవల్లి శ్రీనివాసరావు 55-57
19. నేను - మా తాతయ్య - శ్రీమతి జూనూతుల గీతామృత శ్రీవల్లి 58-59
20. విశ్వనాథవారి అద్భుత వ్యుత్పన్నత - సుభ్యా 60-61
21. విశ్వనాథ గురుదేవులు - డాక్టర్ కానుకొల్లు బాలకృష్ణ 62-66


మాహాకావ్యసమాలోచనం


22. విశ్వనాథ శ్రీమద్రామాయణ కల్పవృక్షం - పద్యశిల్పం - డాక్టర్ జోస్యుల కృష్ణబాబు 67-72
23. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - అనువాదవిధానం - డాక్టర్ మంత్రివాడ శివరాం 73-75
24. విశ్వనాథవారి సుందరదర్శనం - డాక్టర్ ధూళిపాళ రామకృష్ణ 76-79
25. శ్రీమద్రామాయణ కల్పవృక్షం - భాషాశైలి - డాక్టర్ కప్పగంతు రామకృష్ణ 80-83
26. రామాయణ కల్పవృక్షము - సుందరకాండ సౌందర్యము - వారణాసి వెంకటేశ్వర శర్మ 84-85
27. కల్పవృక్షం - సీతారాముల పెళ్లిముచ్చట్లు - డాక్టర్ సర్వా సీతారామ చిదంబరశాస్త్రి 86-89
28. రామాయణ కల్పవృక్షం - విశ్వనాథ నాటకీయశిల్పం - ఒక పరిశీలన - బి. హేమమాలిని 90-93

ISBN 978-93-5288-332-5

# 14. విశ్వనాథ భావనలో తెలుగుభాష

విల్లూరి అప్పల సత్యనారాయణ
తెలుగు అధ్యాపకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నర్సీపట్నం,
విశాఖపట్నం జిల్లా. చరవాణి: 92472 31382.

తెలుగు సాహితీరంగంలో మేరునగస్థాయి నందుకున్న మహాకవి విశ్వనాథ సత్యనారాయణ. తెలుగు సాహిత్య ప్రక్రియలలో ఆయన ప్రవేశించని రంగము లేదు. ప్రతిభ చూపించని అంశము లేదు. పద్యం, గేయం, నవల, నాటకం, కథ, వ్యాసం... ఇలా ఏ ప్రక్రియ లోనైనా ఆయన భావుకత, రచనావిధానం అనితర సాధ్యం. 'తెలుగుభాష' పైన విశ్వనాథ కున్న అభిమానం లోతైన పరిశీలన ఆయన నుంచి చక్కని భావనలై 'ఇటలీ మొదల్ చోట్లకేగి రత్నమ్ములు విలిపించినట్టి భాష', 'సేతు శీతోర్వీనగాంతవీదిని పడగెత్తిన భాష. 'త్యాగరాజ మహర్షి' యాత్మలో రసభావ ముల యైక్య మరసినభాష 'ఆసేతు శీతనగావధి నొకనాడు తనకైత వ్రాయించిన 'భాష.'అఖిల పశ్చిమ రాజ్యభాషాళియందు, ఖండ శర్కర లోపల కణుపు కొట్టి కడగి ఆ భాసలోన మీగడలు తేర్చి తన తెలుగు మాటలను నిల్చుకొనిన భాష' మన తెలుగు భాష యని విశ్వనాథ తెలుగు భాషని కీర్తించాడు. అంతేకాదు భాషించు వారి యుచ్ఛ్వాస, నిశ్వాసముల్ వెలయించి ఆయువు పెంచు భాష' గా తెలుగు భాషను దర్శించిన విశ్వనాథ 'అణువు మొదలు బ్రహ్మాండ పర్యంతము వ్యాపించి వెలిగెడు నట్టి భాష గా ' దివ్యమై చావులేనిది తెలుగుభాష' గా పేర్కొన్నాడు. ఇంకా 'పలుకుళ్ళన్నియు పరమ తత్త్వార్థ బోధకములై యొప్పు అందాల భాష' గా 'ఆచారములు సర్వమర్ద వంతమ్ములై ఆత్మతీర్చెడి గూఢమైన భాష'గా 'లోకోక్తులన్నియు లోనంటు కట్టిన వన బదుల్ నేర్చుకోనైన భాష' గా 'కృష్ణా నదీ పినాకి నులు గోదావరి నీళ్ళ కమ్మదనమ్ము నిలుచు భాష' గా (తెలిపిన విశ్వనాథ) పలుకోణాలలో బహువిధాలుగా తెలుగుభాషను దర్శించాడు. ఆ దర్శనంలోని ఒకే ఒక్క పద్యం యొక్క ఔచిత్యాన్ని ఈవ్యాసంలో పరిశీలిద్దాం. ఈపద్యం 'తెలుగుతల్లి' అనే సంకలనంలోనిది.

ఒక్క సంగీత మేదో పాడునట్లు భా
షించునప్పుడును విన్పించు భాష
విస్పష్టముగ నెల్ల విన్పించునట్లు స్ప
ష్టోచ్చారణంబున నొనరు భాష
రసభావముల సమర్పణ శక్తి యందున
నమర భాషకును దీటైన భాష
జీవులలో నున్న చేవయంతయు చమ
త్కృతి పల్కులన్ సమర్పించు భాష
భాషలొక పదితెలిసిన ప్రభువు చూచి
భాషయన నిద్దియని చెప్పబడిన భాష
తనర ఛందస్సులోని యందమ్ము నడక
తీర్చి చూపించి నట్టిది తెలుగుభాష

తెలుగుభాష గొప్పదనం పై విశ్వనాథ నిశిత పరిశీలనకు ఈ పద్యం నిదర్శనం. తెలుగుభాష కున్న గొప్పదనాలలో కొన్నింటిని ఈ పద్యంలో విశ్వనాథ వివరించారు.

'ఒక్క సంగీత మేదో పాడునట్లు భాషించునప్పుడును విన్పించు భాష'

తెలుగుభాష అంజతభాష, అంటే తెలుగుభాషలో ప్రతిపదము అచ్చుతో అంతమవుతూ ఉంటుంది. ఈ అజంతత్త్వం భాషకు నాదసౌందర్యాన్ని చేకూరుస్తుంది. వీనులకు విందుగా వినిపిస్తుంది. ఈ లక్షణాలు ప్రపంచ భాషలలో కొన్నింటికి మాత్రమే ఉండే అరుదైన లక్షణాలు. ఆ విశిష్టత పాశ్చాత్య భాషలలో 'ఇటలీభాషకు' ఉండగా ప్రాచ్య భాషలలో (తూర్పుదేశాల భాషలలో ) 'తెలుగుకే

ISBN 978-93-

ఈ గొప్పదనం ఉంది. అందుకే దీనిని 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అని నికొలాయ్ – డి – కాంటి వంటి పాశ్చాత్యులు ప్రశంసించారు. ఇక ప్రాచ్యులలో అప్పయ్య దీక్షితులు అనే తమిళ పండితుడు "ఆంధ్రత్వ మాంధ్ర భాషాచ నాల్పస్య తపసః ఫలమ్ " అని ఆంధ్రత్వము, ఆంధ్రభాష పూర్వజన్మల పుణ్యఫలంగాలభిస్తాయని ప్రస్తుతించాడు.

ఇక భాషాభిమానాన్ని చూపించడంలో గాని, వ్యక్తం చేయడంలో గాని పొరుగున వున్నసోదర తమిళుల కన్నా గొప్పవారు ఉండరు. వారు ఇతర భాషల గొప్పదనాన్ని అంగీకరించరు. ఒక వేళ ఇతర భాషలలో ఏదైనా గొప్ప విషయమేదైనా ఉంటే దానిని తమిళంలోనికి అనువదించడంలో గాని, తమిళీకరణ చేయడంలో గాని మొహమాటపడరు. అలాంటి తమిళులు కూడా మన త్యాగరాజ స్వామి వారు రచించిన తెలుగు కృతులను తమిళంలోనికి అనువదించుకోవాలను కున్నా తెలుగుభాష లోని అజంతత్వం, నాద సౌందర్యం తమిళం లోనికి తీసుకురాలేక నేటికీ త్యాగరాజస్వామి కృతులను యథాతథంగా తెలుగులోనే ఆలపిస్తూ ఆనందిస్తు ఉన్నారు. అంతేకాదు ఆధునిక తమిళ జాతీయకవి సుబ్రహ్మణ్య భారతి " వెన్నెల రేయిలో, సింధు నదిలో మళయాళ కన్యక తన పక్కనుండగా "సుందర తెలుంగు" కవిత ఆలపిస్తూ ఉండగా నౌకావిహారం చెయ్యాలని ఉందని పేర్కొనడం తెలుగు భాషకున్న సంగీత గుణం వలననే. ఇలాంటి విశిష్టతలు ఇంకెన్నో విశ్వనాథవారు దర్శించగలిగారు కాబట్టే తెలుగుభాషను మాట్లాడుతుంటే సంగీత గానం చేస్తున్నట్లుగా ఉంటుందని ప్రశంసించారు.

"విస్పష్టముగ నెల్ల విన్పించునట్లు స్పష్టోచ్చారణంబున నొనరు భాష"

భాష అక్షర సమన్వితమైనది. ప్రతి భాష అక్షరాలతో కూడుకొని ఉంటుంది. ఈ అక్షరాలు ఎన్ని అన్నది ఆయాభాషల పరిస్థితుల దృష్ట్యా ఆధారపడి ఉంటుంది. సునిశిత భావవ్యక్తీకరణకు, విషయ విశ్లేషణకు తగినన్ని అక్షరాలు ఉండాలి. సంప్రదాయసంస్కృత భాష 50 అక్షరాలతో పై వ్యక్తీకరణ, విశ్లేషణలను అందిస్తూ ఉండగా ఆధునికాగ్ర ఆంగ్ల భాష 26 అక్షరాలతోనే ఈ ఘనతను సాధిస్తున్నట్లు చెప్పుకుంటుంది.

నిజానికి భాషలో విలక్షణత, వైవిధ్యం ప్రదర్శించాలంటే తగినన్ని అక్షరాలు ఉండాలి. ఈ విషయంలో తెలుగు భాష ప్రాచీన గొప్పభాష సంస్కృతం కన్నా, ఆధునికి అగ్రభాష ఆంగ్లం కన్నా నయంగానే ఉంది. సంస్కృత భాష కన్నా ఎక్కువ విలక్షణత, వైవిధ్యం ప్రదర్శించడానికి సంస్కృతంలో లేని 'ఎ,ఒ,దంత్య చ,జ,ఱ" లు తెలుగు భాషలో ఉన్నాయి. వీటితో సంస్కృతంలో లేని ఎంతో పదజాలం తెలుగులో ఉన్న విషయం గ్రహించగలం (ఉదా :- ఎలుక, వెయ్యి, ఒకటి, వాఁడు, చలి, జల్లు........)

ఇక ఆంగ్లభాషలో "RAMA" అని వ్రాస్తే అది 'రమ' లేక 'రామ' లేక రామా – సందర్భాన్ని బట్టి మనం భావించుకోవాల్సిందే. అలాగే ఆంగ్లభాషలో 'Put' పుట్ అయినట్లు 'But' బుట్ కాదు. బట్ అవుతుంది. సందర్భము, సమయము, అన్వయము ఆంగ్లభాషకు ప్రత్యేకము. ఇలాంటి అస్పష్టతలుగాని, అసందర్భాలు గాని లేకుండా తెలుగు భాషలో 56 అక్షరాలు ఉన్నాయి. అందువల్ల తెలుగుభాష తనదైన విలక్షణత, వైవిధ్యమూ చూపించడానికి తెలుగు ఎక్కువ అవకాశం ఉన్న భాష అన్న విషయాన్ని విశ్వనాథ వారు స్పష్టీకరిస్తూ విస్పష్టమైన భావ ప్రకటనకు నెలవైన భాష తెలుగుభాషయని పేర్కొన్నారు. ఇంతేకాదు ఎలా ఉచ్చరిస్తామో అలాగే వ్రాయగల, ఎలా వ్రాస్తామో అలాగే ఉచ్చరించగల నిర్దుష్టమైన భాష 'తెలుగు' భాష అని పేర్కొంటూ విశ్వనాథవారు మరోపద్యంలో

"అంతగా నోటితో నందుము వ్రాయుదు

మంతగా నంతందమైన భాష" అని తెలుగు భాషను ప్రస్తుతించారు.

ఈ లక్షణం తెలుగుభాషకు మాత్రమే ఉన్న గొప్ప లక్షణంగా పెద్దలెందరో పేర్కొంటున్నారు. "రసభావముల సమర్పణ శక్తి యందున నమర భాషకును దీటైన భాష" రసధ్వనులకు తన రచనల్లో ప్రాధాన్య మిచ్చిన విశ్వ నాథకు నవకథా దృతిని మించి రసము వేయి రెట్లు గొప్పది.

సహృదయునిలో వాసనా రూపంగా ఉండే నవరసాలను ఉత్పన్నం చేయడంలో పరిపోషింపబడడంలో సంస్కృతభాష గొప్పదని కీర్తించబడింది. రసభావ స్ఫోరకమయిన ఈ లక్షణాల ప్రకటనం సంస్కృతానికే కాదని దానికి దీటుగా తెలుగుభాష కూడా ఉత్పన్నం చేయగలదని విశ్వనాథ పేర్కొన్నారు. తెలుగు సాహిత్య చరిత్రలో మార్గ – దేశి భేదాలు పొడసూపినా, నన్నెచోడుడు

ISBN 978-93-5288-332-5

'జానుతెనుగు' భావన చేసినా, పాల్కురికి సోమనాథుడు 'తెలుగు మాటలనంగ రాదు. వేదముల కొలదియకా జూడుడు' అని ఉద్ఘోషించినా, తిక్కన 'ఉభయకవి మిత్రుని'గా పేరు పొందినా, శ్రీనాథుడు సంస్కృతాది భాషా పండితుడైన అరుణగిరినాథుడని పేరుపొందిన గౌడ డిండిమ భట్టును ఓడించినా ఇదంతా సంస్కృతానికి తెలుగు దీటైన భాష కావడం చేతే. పోతన తన ఆంధ్ర మహాభాగవతంలో

"కొందఱికి తెనుగు గుణమగు

గొందఱికిని సంస్కృతంబు గుణమగు రెండున్

గొందఱికి గుణములగు నే

నందఱ మెప్పింతు గృతుల నయ్యైయెడలన్' అని సంస్కృతము తెలుగు అనే ప్రశ్న లేకుండా అందర్నీ మెప్పిస్తాననడంలో ఔచిత్యాన్ని మనం గ్రహించాలి. మొత్తానికి సంస్కృతమే గొప్పదని కొంతమంది. తెలుగే గొప్పదని ఇంకొంతమంది వాదించుకోవడం కొన్ని శతాబ్దాలు నడిచిందని మనం గ్రహించాలి. అందుకే ఉభయకవి మిత్రుడైనతిక్కన, అందర్నీ మెప్పిస్తానన్న పోతన (సంస్కృతం,తెలుగు)లు సంస్కృతానికి దీటైన భాష తెలుగని చాటి చెప్పారనడంలో సందేహం లేదు. అయినా 'జగతి తల్లికంటే సౌభాగ్య సంపద మెచ్చు టాడు బిడ్డ' అయిన తెలుగు 'జనని సంస్కృతానికి దీటైన భాష కాదని ఎవ్వరనగలరు. అందుకే విశ్వనాథకు

సర్వమైన జీవసంస్కారములకును

బీజభూతమైన వేల్పుబాస

బీజనాడులందు జీర్ణించుకొన్నట్టి

తెలుగు బాస.

"జీవులలో నున్న చేవయంతలము చమత్కృతి పల్కులన్ సమర్పించు భాష"

వినసొంపు, స్పష్టత, భావోద్దీపనంతో పాటు తెలుగుభాషకు 'చమత్కారపు చేవ' ఎక్కువని విశ్వనాథ వారు ప్రకటిస్తున్నారు. తెలుగు భాషలో కోకొల్లలు గా ఉన్న అలాంటి చమత్కార సన్నివేశాలలో ఒక ఉదాహరణసన్నివేశం – అది శ్రీకృష్ణ దేవరాయల వారి భువన విజయసభ. ఆ సభకు ఆలస్యముగా వచ్చిన తెనాలి రామకృష్ణుని ఉద్దేశించి రాయలవారు వ్యంగ్యముగా "కవి వృషభులు ఆలస్యము గా విచ్చేసినారే" అని అన్నారట. దానికి రామకృష్ణుడు "కామధేనువు వంటి ప్రభువులుండగా కవి వృషభులకు కొదవ యేమి" అని రాయలవారికి దీటుగా సమాధానం చెప్పారట. దీనిలోని చమత్కారం 'వృషభ' శబ్దానికి శ్రేష్ఠుడని, ఎద్దు అని అర్థాలు. అలాగే 'కామధేనువు' కు కోరిన కోర్కెలు తీర్చేదని,గోవు అని అర్థాలు. రాయలవారు రామకృష్ణుని 'ఎద్దు' గా సంభావన చేసినట్లయితే దానికి రామకృష్ణుడు చెప్పిన సమాధానంలోని కామధేనువు (గోవు) తో ఉన్న సంబంధం చమత్కారభరితం.

ఇలాంటి చమత్కారాలు తెలుగు భాషలో ఎన్నో విశ్వనాథవారి జీవితంలోనూ ఇలాంటి చమత్కారాలు కోకొల్లలు. ప్రస్తావనోచితంగా వాటిలో ఒకటి: ఒకసారి ఓ 'జాయింట్ కలెక్టర్' ముఖ్య అతిథిగా వచ్చిన సభలో విశ్వనాథ ప్రసంగిస్తూ మళ్ళీ మనం కలిసేనాటికి ఇతని ఉద్యోగంలో నున్న 'జాయింట్' ఊడిపోవాలని చమత్కారంగా అన్నారు. ఊడిపోవాలన్న మాట విమర్శలా కనిపించినా 'జాయింట్ కలెక్టర్' లో జాయింట్‌పోయి 'కలెక్టర్' కావాలన్న విశ్వనాథ చమత్కార ఆకాంక్ష సభలో కరతాళ ధ్వనులకు ఆలవాలమయింది.

భాషలోక పది తెలిసిన ప్రభువు ..........................

యతిప్రాసలు తెలుగుభాషకు ప్రత్యేకమైన అలంకారాలు. సంస్కృత భాషలోనూ

ఈ యతిప్రాసలు ఉన్నప్పటికీ వాటి ప్రయోజనం వేరు. తెలుగు భాషలో యతి ప్రాసల గొప్పదనం వేరు. ఈ గొప్పదనంతో అందమైన ఛందోరీతి కలిగి వెలుగొందే భాష తెలుగుభాష. అందుకే భాషలోక పది తెలిసిన ప్రభువు శ్రీ కృష్ణదేవరాయలు చూసి 'భాషంటే ఇదే' అని నిర్ధారణ చేసుకొని 'దేశభాషలందు తెలుగు లెస్స' అని కీర్తించాడు. అలాంటి కీర్తి కాంతుల సామంజస్యాన్ని తెలిసినవాడు కనుకనే విశ్వనాథ తెలుగుభాష పై గౌరీ శంకర శిఖర సదృశమైన భావనలు చేశాడు. తరువాతి తరాలకు మార్గదర్శకుడిగా నిలిచాడు.